విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 23 మే 2025 | 8 పేజీలు

కుంకీలతో.. అడవి ఏనుగుల కట్టడి సాధ్యమేనా..?

- ననియాల కేంద్రం ఏమి చెప్పింది
- మరో ననియాలగా మిగలల్సిందేనా
- కుంకి ఏనుగులకు సరిపడా ఆహార నిల్వలు ఉన్నాయా
- ఆరంభ సూరత్వం తప్పదా
- సర్కారు చర్యలపై రైతుల ఆగ్రహం
- అడవిలో మౌలిక వసతులపై దృష్టి పెట్టరా
- కుంకీలపై మదపుటేనుగులు తిరగబడితే కుంకీ ఏనుగుల నిర్వహణ సాధ్యమేనా

విశాలాంధ్ర – పలమనేరు: కౌండిన్య అభయారణ్య పరిధిలోని రైతుల పంట పొలాలపై అడవి ఏనుగులు గుంపులు విరుచుకుపడుతున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. రైతులకు అపార నష్టాన్ని మిగులుస్తున్నాయి. లక్షల రూపాయల నష్టాన్ని మూటకట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంటోంది. పదుల సంఖ్యలో రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. నిత్యం ఏనుగులు డివిజన్ పరిధిలోని పలమనేరు గంగవరం పెద్దపంజాణి బైరెడ్డిపల్లి వీకోట తదితర మండలాల్లో

2లో

దేశానికి వెన్నుముక రైతే

- రైతులకు అండగా ఉందాం..
- పీడీఎస్ పొలాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర – దొరవారిసత్రం: దేశానికి వెన్నుముక రైతు అని ఆ రైతుకు అండగా అందరం ఉందామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం దొరవారిసత్రం మండల పరిధిలోని లింగపాడు గ్రామానికి చెందిన గోవర్ధన్ అనే రైతు పీడీఎస్ సాగు చేస్తున్న పొలాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సందర్శించారు. అనంతరం రైతులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా పిడీఎస్ విత్తనాలను పంట పొలాల్లో చల్లారు. రైతులకు ఈ పీడీఎస్ కిట్ వాడకం ద్వారా భూములు సారవంతం అవుతాయని, అదే విధంగా తగు లాభాలను పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. అనంతరం సూళ్లూరుపేట ఏడీఏ అనిత మాట్లాడుతూ ఈ పచ్చిరొట్ట పంటలను వేసుకోవడం ద్వారా భూమిలో తేమశాతం ఎక్కువ సమయం నిలిచి ఉంటుందని తద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవ చ్చునన్నారు. రైతులకు ఈ ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా 25 వేల ఎకరాలలో ఈ ఏడాడి పీడీఎస్ పంట సాగు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా నెర్రి కాలువలో పూడిక తీసి గేట్ వాల్‌ను ఏర్పాటు చేస్తే సుమారు 150 ఎకరాలలో తెలుగు గంగ

2లో

జేమ్స్‌పై జరిగిన దాడిపై..

పోలీసుల వైఖరి ఏమిటి

- కూటమి ప్రభుత్వ నాయకులు మౌనం వీడాలి
- ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర –తిరుపతి : శ్రీ విద్యానికేతన్ లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ నాలుగో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై జరిగిన దాడికి పోలీసుల వైఖరి ఏంటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆర్ పి ఐ దక్షిణ భారత అధ్యక్షులు పి అంజయ్య టిటిడి ఎస్సి సెల్ ఉద్యోగుల సంఘం నాయకులు మేడికొండ ప్రసాద్ ప్రశ్నించారు గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ 14వ తేదీ అర్ధ రాత్రి దళిత విద్యార్థి జేమ్స్ పై అగ్రకుల ఆకతాయి రౌడీ షీటర్స్ అత్యంత దారుణంగా దాడి చేసి మూత్రం పోసి అవ మానం చేసి హత్య చేయాలని పథకం ప్రకారం

2లో

సర్వరోగ నివారణిగా యోగ

ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఓ భాగం చేసుకోవాలి : ఎంపీ

విశాలాంధ్ర – చిత్తూరు: సర్వరోగ నివారణగా యోగాను జీవితంలో ఓ భాగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో గల పి వీ కె ఎన్ కళాశాల మైదానం నందు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు వరకు నిర్వహిస్తున్న యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,

2లో

తిరుమలలో..

ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: హనుమజ్జయంతి సందర్భంగా గురువారం తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో, మొదటి ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద

2

దేశానికి వెన్నుముక రైతే

(మొదటి పేజీ తరువాయి) కాలువ నీరు వచ్చి పంట సాగు చేయడానికి వీలు ఉంటుందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతిపాదనలను ఏర్పాటు చేయండి వాటి మరమ్మతులను చేయిస్తామని రైతులకు హామి ఇచ్చారు. వీరితోపాటు డిపిఎం షణ్ముగం, వ్యవసాయాధికారిణి జ్యోతిర్మయి, ఎపిఎం మునిరాజ, ఎంపిడీవో గోవర్ధనా తదితరులు ఉన్నారు.

సర్వరోగ నివారిణిగా యోగ

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్,చుడా చైర్మన్ కటారి హేమలత, డిఆర్ఓ కే మోహన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. చిత్తూరు ఎంపీ మాట్లాడుతూదేశం మొత్తం యోగా దినోత్సవం చేసుకుంటుందని, దీనికి కారణం గౌ.ప్రధానమంత్రి యోగా దినోత్సవం ను నిర్వహించడమే క్రమం తప్పకుండా తీసుకునే ఆహారం లాగానే యోగాను కూడా మన దినచర్యలో భాగంగా చేసుకోవాలి. మనిషి క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ముందు ముందు చాలా ఉపయోగాలు ఉంటాయి.ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగా ను చేర్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని, చేసే పనులు చురుగ్గా చేయగలరు.ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలి.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించుకుంటా మని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన ఉంచేందుకు యోగంధ్ర కార్యక్రమాన్ని నెల ముందే ప్రారంభం చేస్తున్నామన్నారు.ఈ యోగేంధ్ర కార్యక్రమంలో గ్రామ,మండల, జిల్లాస్థాయిలో ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన కల్పించడం లక్ష్యమన్నారు. యోగ చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతా యని అవగాహన కల్పించాలన్నారు.ప్రతిరోజు యోగ అలవాటు చేసుకోవడం ద్వారా ప్రతి మనిషి జీవనశైలిలో ఒత్తిడి లు వంటివి ఉండవనన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూప్రధానమంత్రి వర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దేశంలో ప్రతి ఒక్కరూ ఒక నెలపాటు క్రమం తప్పకుండా యోగ చేయాలని సందేశం అందించారు. పోలీ సుల శిక్షణలో భాగంగా యోగా పై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. యోగా చేయడం ద్వారా శరీరం ఫ్లెక్సిబుల్ గా, చురుగ్గా ఉంటూ పనిలో ఒత్తిడిలు ఉండవు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేస్తే వారి పని భారం, ఒత్తిడి లకు గురికాకుండా ఆరోగ్యం మెరుగుపడుతుంది. మనిషి ఆరోగ్యం వృద్ధి చేసుకోవాలంటే యోగ తప్పనిసరిఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హనుమజ్జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద టీటీడీ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ బేడి ఆంజనేయ స్వామివారికి ఉదయం అభిషేకం సహా పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు, అదనపు ఈఓ సిహెచ్. వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.కాగా సాయంత్రం 3 గంటలకు మొదటి ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహం విగ్రహం వద్ద వేద మంత్రోచ్చారణలు మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు, అస్థానం వేడుకగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల కట్టడి సాధ్యమేనా..?

(మొదటి పేజీ తరువాయి) ఏదో ఒక మండలంలో పంట పొలాలపై దాడి చేస్తున్నాయి. తొక్కి తిని ధ్వంసం చేస్తున్నాయి. ఏనుగులు కట్టడి చేయండి మహాప్రభు అంటూ రైతులు దశాబ్దాల తరబడి మొత్తుకుంటున్న పాలకులు పట్టించుకోవడం లేదు. తాత్కాలిక చర్యలతో అన్నదాతల జీవితాలతో ఆటలాడుతున్నారు.శాశ్వత పరిష్కారం చూపిన పాపాన పోవడం లేదు. దీంతో కర్షకులకు కన్నీళ్లే మిగులు తున్నాయి. అడవి ఏనుగులు నియంత్రించడానికి శిక్షణ ఏనుగులను తీసుకొ స్తాం.. పంట పొలాలు రక్షిస్తామంటూ పాలకులు బీరాలు పలుకుతున్నారు.. కుంకి ఏనుగులతో అడవి ఏనుగులు కట్టడి సాధ్యమేనా అన్న ప్రశ్నపై రైతన్నల్లో జోరుగా చర్చ నడుస్తోంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం కుప్పం పరిధిలోని రామకుప్పం మండలం ననియాల వద్ద కుంకి ఏనుగుల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.¯ండు ఏనుగులను శిక్షణ ఇచ్చి ఏనుగులు కట్టడి చేసేందుకు ప్రయత్నించారు.ఫలితం దక్కలేదు.ఏనుగుల కట్టడి సాధ్యం కాలేదు.ప్రదర్శన కేంద్రంగానే మారిపో యింది. సందర్శకులు, పర్యాటకులు ఏనుగులను సందర్శించడం తప్ప.. రైతుకు ఒరిగిందేమీ లేదు. అడవి ఏనుగుల నియంత్రణ దేవుడు ఎరుగు.. కుంకీ ఏనుగుల నిర్వహణ తలకు మించిన భారంగా మారింది.సరిపడా ఆహారం అందించలేక అటవీశాఖ అధికారులు చేతులెత్తేశారు. సహజంగా ఏనుగులు అడవిలో రోజుకు 250 నుండి 300 కిలోల ఆహారం తీసుకుంటాయి. 100 50 నుండి 200 లీటర్ల నీరు అవసరమవుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. అదే కుంకీ ఏనుగులకు ఆ స్థాయిలోనే ఆహారం, నీరు అందించాల్సి ఉంది. దానికి సరిపడా ఆహార చెట్లు మొక్కలు పెంచాల్సి ఉంది. ఆరంభంలో నిర్వహణ సక్రమంగా ఉన్న అనంతరం కుంకి ఏనుగులు నిర్వహించడం కష్టంగా మారడంతో ననియాల కేంద్రం ఏనుగుల కట్టడికి పనికిరాకుండా పోయింది. దీంతో నిత్య కృత్యంగా ఏనుగులు పంట పొలాలపై విరుచుకుపడి ధ్వంసం చేసి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దీని నుండి గుణపాఠం నేర్వాల్సిన పాలకులు మరో కుంకీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామంటూ మాటలు చెప్పారు. కర్ణాటక రాష్ట్రం నుండి నాలుగు ఏనుగులను పలమనేరు మండలం ముసలిమడుగు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కుమ్కి ఏనుగుల కేంద్రానికి వస్తున్నాయి. కుంకీ ఏనుగులతో అడవి ఏనుగుల కట్టడి సాధ్యమేనా అన్న ప్రశ్న రైతులు ప్రజల మెదుల్లో మెదలాడుతూనే ఉంది. ననియాల కేంద్రాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నారు. రోజుకు నాలుగు ఏనుగులకు కావాల్సిన ఆహారం టన్ను నుండి ఒకటిన్నర టన్ను వరకు కావాలి. ఆ స్థాయిలో గడ్డి పెంపకం చేపట్టారా అంటే లేదనే చెప్పొచ్చు ఐదు ఎకరాల్లో గడ్డి పెంచి ఏనుగులను పెంచడం కష్టతరమే ఆగమేఘాలపై ఏనుగులను కుంకీ ఏనుగుల కేంద్రానికి తీసుకొస్తున్నారు ముందస్తుగా అటవీశాఖ వాటి కావాల్సిన ఆహారం అందుబాటులో ఉంచుకోవాలి అయితే ఆ దిశగా చర్యలు అంతంత మాత్రమే తీసుకున్నారు. గడ్డితో పాటు బయట నుండి ఆహారం తెప్పించుకోవడానికి టెండర్లు పిలుస్తామని పలమనేరు అటవీశాఖ రేంజర్ నారాయణ చెబుతున్నారు టెండర్లు పిలవకుండానే ఆహారం అందుబాటులో ఉంచుకోకుండానే ఏనుగులను రప్పించడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న తలెత్తుతోంది. కుంకీ ఏనుగుల ఆహార సరఫరా టెండర్లలో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజల్లో జోరుగా చర్చ నడుస్తోంది కుంకి ఏనుగులు అడవి ఏనుగులను నియంత్రించడం సాధ్యమేనా అన్న ప్రశ్నకు జవాబు దొరకడం లేదు మొదటి ఏనుగు పంట పొలాలపై దాడి చేస్తోంది అడ్డొచ్చిన ఇళ్లను ధ్వంసం చేస్తుంది. మనుషులను మట్టు పెడుతోంది అలాంటి ఏనుగు కంట కుంకి ఏనుగు పడితే పరిస్థితి ఏమిటన్నది అంతుచిక్కని ప్రశ్న అడవి ఏనుగులు కట్టడి దేవుడెరుగు కుంకీ ఏనుగులను కాపాడుకోవడం కష్టంగా మారే అవకాశం ఉంది. అడవి ఏనుగుల నియంత్రణకు సర్కారు చర్యలు చేపట్టాలి శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేయాలి అటవీ పరిధిలో ఉన్న చెలిమేలు కుంటలు చెరువులు నీటి వనరుల కేంద్రాలను పునరుద్ధరించాలి అడవిలో విస్తారంగా ఆహారపు చెట్లు మొక్కలు పెంచాలి ఆహారం అందుబాటులోకి తీసుకురావాలి త్రాగునీరు దొరికేలా చూడాలి అప్పుడే ఏనుగులు అడవి దాటి బయటకు రావు పంట పొలాలు రక్షించబ డతాయి పాలకులు అది వదిలి తాత్కాలిక చర్యలు పైనే దృష్టి పెడుతున్నారు తాత్కాలిక పనుల్లో జేబీలు నింపుకునేందుకే నిమగ్నమవుతున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. నంద్యాల కుంకీ ఏనుగుల కేంద్రం లాగే ముసలిమడుగు కుంకి కేంద్రం మారుతుంది అనుటలో సందేహం లేదు. నంద్యాల నుండి గుణపాఠం నేర్వాల్సిన సర్కారు మళ్లీ అదే బాటలో పోవడంపై రైతులు మండిపడుతున్నారు. ప్రజాధనం వృధా చేయడం తప్ప పంటలు రక్షించడం సాధ్యం కాదని తెగేసి చెబుతున్నారు. దశాబ్దాలుగా రైతుల గోడు ఏలేవాడి చెవికెక్కడం లేదు పంట నష్టం జరిగిన కంట పడడం లేదు కంటితోడుపు చర్యలతో రైతులను మభ్యపెడుతున్నారు. శాశ్వత పరిష్కారం పై దృష్టి సారిం చడం లేదు. తాత్కాలిక చర్యలతో సొమ్ము చేసుకుంటున్నారు తప్ప రైతు కష్టంపై దృష్టి పెట్టలేదని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– జిల్లా మహానాడులో చిత్తూరు ఎంపి

విశాలాంధ్ర –చిత్తూరు: అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు తెలిపారు. గురువారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజన్ అధ్యక్షతన జిల్లా టిడిపి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవస్థలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్క దిద్దే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సీఎం నేతృత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా యువతకి ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ మాట్లాడుతూ నేరాలు–ఘోరాలు చేసిన వైకాపాకు భవిష్యత్తు లేదన్నారు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు తీసుకెళ్లి మళ్ళీ కూటమిప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 27 తేదీ నుంచి కడపలో ప్రారంభం కానున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా 27 ప్రతిపాదనలను జిల్లా మహానాడులో తీర్మానించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్ ,గాంధీ, చూడ చైర్ పర్సన్ హేమలత, నగర మేయర్ అముద, జిల్లా పార్టీ కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి నేతలు చంద్ర ప్రకాష్ చిట్టిబాబు సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)
Reg. No. ABC-CS / 006 / 2015
H.O : ABCCS - Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada - 521225, Ph: 0866-6650307,
B.O : ABCCS - Sri Nilayam, 1st Floor, Mitta Street, Tirupati - 517 501. Ph: 0877-2262999

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ అక్నాలెడ్జిమెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Applicant Name & Address	Description of the Property
Mr. Varanasi Muralinatha Rao. GL No. 74405, S/o V.Lakshmikantha Rao, D.No. 1-63, KLM Hospital Road, Gajulamandyam, Renigunta Mandal, Tirupati Dist. A.P. PIN. 517520 Mobile : 8897413644	The Property in an Extent of 104.84 Sq.Yards (out of 151 Sq.Yards after road widening) of House Site along with RCC Roofed Ground & First Floor Building Situated at Survey No. 64-4A, Door No. 1-63, 1st ward, Asst. No.27 & 1029, Balaji Nagar, Gajulamandyam (V&GP), Near K.L.M. Hospital, Renigunta Mandal, Tirupati Dist., A.P. Value of Rs. 44.09 lakhs.

Tirupati
22.05.2025

HRL Srinivas Gorthi, Branch Manager
Cell: 92810 29473 / 9502709946

పోలీసుల వైఖరి ఏమిటి

(మొదటి పేజీ తరువాయి) కిడ్నాప్ చేసి కొట్టిన యశ్వంత్ చౌదరి వారి స్నేహితులు రూపేష్ జగ్గు చోటా బ్లడ్ లాంటి రౌడీలు కురరాతి క్రూరమైన చర్యకు పాల్పడితే పోలీసులు నామమాత్రపు చర్యలు చేపట్టి చేతులు దులుపు కోవాలని చూస్తున్నారని ఇది చట్టాన్ని ధిక్కరించడమే అవుతుందని వారు సూచించారు నెల్లూరు జిల్లా రాజుపాలెం కు చెందిన దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసి పరారీలో ఉన్న రౌడీషీటర్స్ అందర్నీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే మానవతావాదులందరినీ ఏకం చేసి తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు తిరుపతి పుణ్యక్షేత్రంలో మంత్రి లోకేష్ సొంత ఇలాకాలో ఉన్న కాలేజీలో ఇంత ఘోరం జరిగితే కనీసం మంత్రి పత్రికా ప్రకటన కూడా చేయకుండా మౌనంగా లోకేష్ ఎందుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు అంటే సామాజిక వర్గం పెద్దదైతే ఏ తప్పులు చేసిన ఎంత దాడులు చేసిన చర్యలు ఉండవా అని ప్రశ్నించారు ఈ దాడి కి సహకరించిన ఎలైట్ పార్క్ హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ముందస్తు గొడవ జరుగుతున్న తెలిసిన పోలీసులకు సమాచారం ఇవ్వకుండా దాచడం కూడా నేరం కింద పోలీసులు భావించాలని ఆ కోణం నుండే ఎలైట్ పార్క్ హోటల్పై చర్యలు తీసుకొని తక్షణమే హోటల్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు జేమ్స్ దెబ్బలు తిని ప్రాణాపాయ స్థితిలో పోలీస్ స్టేషన్ కి వెళ్లి రక్షణ కోరుతూ ఫిర్యాదు చేయబోతే స్టేషన్ ఎస్ఐ రాజీచేయాలని చూడడం పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చని తిరుచానూరు ఎస్సై అరుణ పై చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే జేమ్స్ బీటెక్ పూర్తి చేయడానికి రక్షణ కల్పించాలని జేమ్స్ పై జరిగిన హత్యాయత్నం సంఘటనపై సీనియర్ పోలీస్ ఉన్నతాధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని ప్రముఖ విద్యా కేంద్రంగా ఉన్న తిరుపతిలో చదివే విద్యార్థులందరికీ టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని రౌడీ షీటర్ రూపేష్ చోటా బ్లెడ్ల గత అరాచకాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, రౌడీషీటర్స్ గతంలో ఎస్పీ ప్రకటించిన మేరకు తిరుపతి నుండి బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు అలాగే దెబ్బలు తిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న జేమ్స్ కు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ద్వారా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం అందాల్సిన సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ధన శేఖర్ వెంకటేష్ ఇందు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఓం రాజ్ ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు నీరు గట్టి నగేష్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన **చోలమండలం ఇన్వెస్ట్మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెండ్, చిత్తూరు,** బ్రాంచ్ మేనేజర్ వారి సూచనలమేరకు ఇచ్చిన బోగట్టా ప్రకారం వెంకటేష్, తండ్రి ఎం. సుబ్రమణ్యం, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలం, మురకంబట్టు పోస్ట్, మురకంబట్టు గ్రామంలో నివసించు లేట్ సుబ్రమణి గారి కుమారుడు ఎస్. వెంకటేష్ కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఇంటి ప్లాటు లింక్ డాక్యుమెంట్స్ నెం. 8308/1992 ఆస్తికి సంబంధించిన లింక్ డ్యాకుమెంట్స్ దారిపోయినవి. సదరు లింక్ డాక్యుమెంట్స్ ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్ ద్వారా **ఎస్. వెంకటేష్** ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : చిత్తూరు డి., చిత్తూరు సబ్.డి., చిత్తూరు మండలం, చిత్తూరు మునిసిపల్, కార్పొరేషన్ ఏరియాకు చేరిన నెం.81, మురకంబట్టు, గ్రామలెక్కదాఖలా, సర్కారు పుంజ : సర్వేనెం. 124-4డి, తన భూమిలో ఇంటి ఖాళీ జాగాకు హద్దులు చిత్తూరు సబ్.డి., చిత్తూరు మండలం, చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాకు చేరిన నెం.81, మురకంబట్టు గ్రామలెక్కదాఖలా, సర్కారు పుంజ : సర్వేనెం. 124-4డి, తన భూమిలో ఇంటి ఖాళీ జాగాకు హద్దులు తూర్పు : విజయగారి ఖాళీ జాగా, పడమర : ప్రకాష్ గారి ఇంటి ఖాళీ జాగా, ఉత్తరం : పయణి ఖాళీ జాగా, దక్షిణం : దనుంజయ గారి ఖాళీ జాగా ఈ మధ్య తూర్పు – పడమర : 20 అ॥ ఉత్తరం – దక్షిణం : 35 అ॥వెరసి మొత్తం 700 చ॥అ॥ లేదా 7.77 చ॥గ॥లు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్,కుమ్మరతోపు,తిరుపతి. సెల్:9440259259

వైఎస్సార్సీపీకి తిరుపతి రూరల్‌లో భారీ ఎదురుదెబ్బ

ముగ్గురు సర్పంచులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద షాక్ తగిలింది.మండలానికి చెందిన చిగురువాడ సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి, కె.సి.పేట సర్పంచ్ పినాకపాణి అలియాస్ పిపాసి, పద్మావతిపురం సర్పంచ్ జ్యోతిలు గురువారం తమ అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. తిరుపతి రూరల్ టీడీపీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలకు అభివృద్ధి కనపడలేదని,చెవిరెడ్డి కుటుంబ పాలన వల్ల స్థానిక పరిపాలన సంక్షోభంలో పడిందని విమర్శిం చారు. అవినీతి, బినామీ కాంట్రాక్టుల పాలనకు విరామం పెడుతూ ప్రజల సంక్షేమం కోసం టీడీపీలో చేరుతున్నామని చెప్పారు.పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ఈ సర్పంచులకు

ఆహ్వానం పలికానని, అప్పుడు చెవిరెడ్డి ప్రభావంతో రాలేకపోయినా ఇప్పుడు స్వచ్ఛందంగా టీడీపీ తీర్థం పుచ్చు కోవడం హర్షణీయమని అభినం దించారు.రేషన్, పింఛన్లు, ఇంటి పట్టాలు లాంటి పథకాలను ప్రతి అర్హుడికి అందేలా చూస్తామని, ప్రజాస్వామ్య పరంగా పార్టీ విధానాలకు మించి నియోజకవర్గ అభి వృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

లక్కమనేని మధు ఆధ్వర్యంలో..

ఘనంగా ఎమ్మెల్యే బొజ్జల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మెల్యే స్వగ్రామం ఊరందూరులో లక్కమనేని మధుబాబు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్‌రెడ్డిని బారీ గజమాలతో సత్కరించారు. అనంతరం 46కేజీల భారీకేక్‌ను ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాద్యతలు స్వీకరించిన తరువాత ముక్కంటి ఆలయం నుండి నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాం క్షించారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మార్కె ట్ కమిటీ మాజీచైర్మన్ చెంచయ్యనాయుడు, మాజీ కౌన్సిలరు రవీంద్రబాబు, మదన్ మోహన్ నాయుడు, ప్రసాద్, మైనార్టీ నాయకులు షాకిరాలి, సాజిద్ అహ్మద్, సాలపాక్షి నవీన్,దశరథ, సోము, పవన్, వంశీ, భార్గవ్, కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జల జన్మదినం సందర్భంగా టిడిపి యువనేత

నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వెయ్యిమందికి అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టీడీపీ యువనాయకుడు, మాజీకౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వెంకటగిరి బస్టాండు వద్ద సుమారు వెయ్యిమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, కుమార్తె హాజర య్యారు. వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఇలాంటి జన్మనది వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తండ్రి మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకష్ణారెడ్డి బాటలోనే నియోజకవర్గాన్ని అభివద్ధిపథంలో నడిపిస్తున్నా రన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తున్నా రన్నారు. బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రజల నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, మల్లీశ్వరమ్మ, వంకాయల సిద్ధులయ్య, వినయ్, టీడీపీ నాయకులు, మహిళా నేతలు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో

రెజ్లింగ్ క్రీడాకారులకు సన్మానం

విశాలాంధ్ర-నాయుడుపేట: టిడిపి పార్టీ మహిళా నాయకురాలు పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వ ర్యంలో గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్ట ణంలో 6 మంది రెజ్లింగ్ క్రీడాకారుల తో పాటు కోచ్ ఉదయ్ కుమార్ ను పనబాక గంగ బాబు ఘనంగా సన్మానించారు. ఈనెల 17,18 తేదీల్లో చిత్తూరులో జరిగిన అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పనబాక సంతోష్, గుమ్మడిపూడి గ్రీష్మంత్, కాగితాల ముత్యాల య్య, మేర్లపాక చరణ్, ఒంగోలు హజరతయ్య, తొప్పాని రోహిత్‌లు బంగారు పతకం సాధించారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో చండీగర్ లో జరుగునున్న అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న వారికి గంగబాబు శాలు వాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు .అలాగే రైలు ప్రయా ణంలో వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించారు.

వాయులింగేశ్వరుని సేవలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని గురు వారం తన జన్మదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసు ధీర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కల్లిపూడి వద్ద తెలుగుగంగ ఏడవ బ్రాంచ్ కెనాల్ మీద వంతెన నిర్మాణానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వంతెన నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, కన్నలి ప్రవీణ్ రెడ్డి, తెలుగు గంగ అధికారులు పాల్గొన్నారు.

వద్దిగుంట గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు పంచాయితీ పరిధిలో ఉన్న వద్ది గుంట గ్రామంలో మంగళవారం నూతనంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఎండాకాలం త్రాగు నీరు ఎద్దడిని దృష్టిలో ఉంచు కుని మెనూరు సేజ్ పరిధిలో ఉన్న ఇండస్ కాఫీ సంస్థ వారు ఆధ్వర్యంలో గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా వద్దిగుంట గ్రామంలో త్రాగునీ రుకు గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో త్రాగునీరు లో కూడ సేజ్ పరిధిలో ఉన్న పరిశ్రమల వ్యర్థ పదార్థాలు కావడంతో త్రాగునీరు కలుషితంగా మారి గ్రామ ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యలోనే మాజీ జడ్పీటీసీ సభ్యులు టిడిపి నేత పెరంశెట్టి. రామయ్య గ్రామస్థల సమస్యను సేజ్ పరిధిలో ఉన్న ఇండస్ కాఫీ సంస్థ దృష్టికి తీసుకు వచ్చారు. ఆ సంస్థ యాజమాన్యం గ్రామంలో మిన రల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందు కు వచ్చేరు. సుమారు 10 లక్షల రూపాయల తో గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్ ను మాజీ జడ్పీ టీసీ సభ్యులు టిడిపి నేత పి. రామయ్య, ఎంపీటీసీ సభ్యులు చెన్నకేశ వలు లతో కంపెనీ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిడత, సూరిబాబు, పులిశెట్టి. సురేష్, మిడత, రమేష్, కడురు. విశ్వనాథం, మిడత, రాజేష్ తదితరాలు పాల్గొన్నారు.

తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుపతికి చెందిన మాదాల శ్రీనివాస్ తేజ, లేట్ డైమండ్ కోటేశ్వరరావు గారి తనయుడు మరియు స్మార్ట్ చెక్ అధినేత, తాతయ్యగుంట గంగమ్మ గుడి అభివృద్ధి కోసం రూ.1,00,116/- (ఒక లక్ష ఒక వంద పదారు రూపాయలు)ను గంగమ్మ గుడి ఈఓ జయకుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో ఆయన మిత్రబృందం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తేజ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ తల్లిపై తిరుపతి ప్రజలకు ఉన్న గొప్ప విశ్వాసం మన సంస్కృతిని ప్రతిబింబిస్తుంది గుడిని మరియు గుడి కట్టుబాట్లను కాపాడుకోవడం మన యువత యొక్క బాధ్యత నా వంతు కృషిగా ఈ విరాళాన్ని అమ్మవారికి ఇస్తున్నాను. భవిష్యత్తులో మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతాను అని తెలిపారు.

ముండ్లపూడి గ్రామంలో అభివృద్ధి పనులు

పలు కార్యక్రమాల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని ముండ్లపూడి గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం నాంది పలికారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో గ్రామపంచాయతీల్లో ఎక్కడా అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే, అనంతరం పంచాయతీ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, రూ.50 లక్షల నిధులతో కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు అభినందనీయం

విశాలాంధ్ర-గూడూరు: గత వైసీపీ ప్రభుత్వంలో గ్రీన్ టాక్స్ విపరీతంగా పెంచి ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను నాశనం చేసిందని అనేకమంది వాహనా విపరీతమైన టాక్స్‌లు కట్టలేక ఓనర్లు వర్కర్లుగా మారిపోయారని ఇప్పుడు టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ 1500 రూపాయలకు తగ్గించడం జరిగిందని రాష్ట్ర టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2014 టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రీన్ టాక్స్ 200 రూపాయలు ఉన్నదని ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రూ.10 వేల నుండి రూ.15 లకు పెంచిందని గుర్తు చేశారు. ఈ టాక్స్‌లు కట్టుకోలేక అనేకమంది ఓనర్లు వర్కర్లుగా మారిపోయారని అన్నారు అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగ్రీన్ టాక్స్‌ను 1500 రూపాయలు ఫిక్స్ చేశారని తెలిపారు. ఈ సమావేశంలో పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వరరాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మంత్రిని కలిసిన టిడిపి కౌన్సిలర్

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ రామకృష్ణంరాజు గురువారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువతో సన్మానించి పుంగనూరు పట్టణ అభివృద్ధి పై మంత్రితో చర్చించడం జరిగింది ముఖ్యంగా పట్టణ పరిధిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ నుండి పైప్ లైన్ ఏర్పాటు చేసి పట్టణంలో నీటి కొరత తీర్చాలని వినియోగించుకోవడం జరిగిందన్నారు అదే కాకుండా పట్టణ పరిధిలో ఉన్న మురుగునీటి కాలువలు సిసి రోడ్లు వేయుటకు కావలసిన మున్సిపల్ కి నిధులు సమకూర్చాలని కోరారన్నారు.

రేషన్ పంపిణీ వాహనాలను నిలిపివేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం

విశాలాంధ్ర-నాయుడుపేట: దేశానికే ఆదర్శంగా నిలిచిన రేషన్ పంపిణీ వాహనాలను నిలిపివేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం. ఈ వ్యవస్థ గురించి మన రాష్ట్రానికి వచ్చి తెలుసుకుని పంజాబ్ లోనూ ప్రారంభించారు. ఇంకా పలు రాష్ట్రాలు దీన్ని అమలు చేయాలనుకుంటున్నాయి. గతంలో పనులు మానుకుని రేషన్ కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి వైయస్ జగన్ తీసుకొచ్చిన అన్ని స్కీమ్స్ కొనసాగిస్తానని ఎన్నికల్లో శుద్దపూస మాటలు చెప్పిన చంద్రబాబు గెలిచాక కొత్తవి ఇవ్వడంపోగా ఉన్నవాటినీ రద్దు చేసేశాడు. ఒకటా.. రెండా.. ప్రజలకి మంచి చేసే అన్ని పథకాలు, సౌకర్యాలకీ కూటమి మంగళం.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గిరిజన కాలనికి చెందిన బల్లోలు వెంకటేష్ సత్యవేడు పట్టణం, దళవాయి అగ్రహారానికి చెందిన బాతుల వ్యాపారి ముత్తు దగ్గర బాతులు మేపేందుకు పనిలో పెట్టుకున్నారు. ఆ బాలున్ని ఏప్రిల్ 12 వ తేదీన కంచిలో దారుణంగా హత్య చేసి, తల్లిదండ్రులకు తెలియకుండా పూడ్చి పెట్టారు. దీనితో సత్యవేడు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, నిందితున్ని అరెస్ట్ చేయడం జరిగింది. బాధిత కుటుంబానికి 30 వేల రూపాయలు, మూడు నెలలకు సరిపడు నిత్యవసర సరుకులు ఇవ్వాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఆరవ పార్వతయ్య, ఏసుపాక పెంచలయ్య, దాసరి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందచేశారు.

యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-గూడూరు: ఈ ఏడాది పదవ తరగతిలో 470 మార్కులు పైగా సాధించిన యాదవ విద్యార్థిని విద్యార్థులకు నెల్లూరు నగరంలోని కొండాయపాలెం నందుగల యాదవ భవన్ నందు జూన్ 1వ తేదీన నెల్లూరు జిల్లా యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందచేస్తామని వై.ఈ.పి.ఏ గౌరవ సలహాదారులు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న యాదవ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు కొలుసు పార్థ సారథి యాదవ్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్, మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య యాదవ్, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ గొర్ల నరసింహ యాదవ్, రాష్ట్ర ఏపీ టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, నెల్లూరు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు యాదవ్, రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ నెల్లూరు, జనసేన సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్, ఆల్ఫా యాచరీస్ అధినేత దూదల సుధాకర్ యాదవ్, యాదవ ప్రముఖులు పాల్గొంటారు. అర్హత కలిగిన యాదవ విద్యార్థిని విద్యార్థులు 9948606664 వాట్సాప్ నెంబర్‌కు తమ మార్కుల లిస్టు పంపించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

అమరావతి నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అమరావతి రాజధాని నిర్మాణం కోసం టీడీపీ బీసీ నేత పోలూరు శ్రీనివాసులురెడ్డి గురువారం రూ.10వేలు విరాళంగా అందించారు. ఈ విరాళం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా పోలూరు శ్రీనివాసులురెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బాలయ్య, మైనారిటీ నాయకుడు షేక్.షాబుద్దీన్, ఐటీడీపీ నాయకులు రేవంత్, లోకేష్ పాల్గొన్నారు.

పుత్తూరు పట్టణ టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం

పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా జి.జీవరత్నం నాయుడు
ప్రధాన కార్యదర్శిగా ఎన్.ఎన్.ధనపాల్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా జి.జీవరత్నం నాయుడు ప్రధానకార్యదర్శిగా ఎన్.ఎన్.ధనపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంస్థాగత ఎన్నికల పరిశీలకులు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చిన్నబాబు ప్రకటించారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పుత్తూరు టౌన్ పరిధిలోని పున్నమి బైపాస్ వద్దనున్న కార్తీక్ ఫంక్షన్ హాలు నందు నిర్వహించిన పుత్తూరు పట్టణ సర్వసభ్య సమావేశంలో వీరిరువురినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగరెడ్డి, పుత్తూరు ఏఎంసీ చైర్మన్ డి.ఎన్.గణేష్, కౌన్సిలర్లు కేశవాచ్చారి, బసంతి, రాధా అశోక్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బి.ఆర్.యుగంధర్, కరుణాకరన్, మాజీ వైస్ చైర్మన్లు ఏ.ఆనందా, ప్రతాప్ రాజు, టీడీపీ కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెద్దబాలశిక్ష అందజేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని పట్టణం లోని పూజవీధిలో గల రంగయ్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నాయకులు విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ప్రాథమిక స్థాయిలోనే భాషా మరియు భాషేతర అంశాల పట్ల ప్రావీణ్యత కలిగి ఉండటం చాలా ముఖ్యమని, ఇందుకు పెద్ద బాలశిక్ష బహుళ ప్రయోజనకరమైనది అని తెలిపారు. సుధీర్ రెడ్డి గారి సూచనల మేరకు స్వర్గీయ బొల్లెని రంగయ్య నాయుడు పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందిస్తున్నట్లు ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా.జి.దశరథాచారి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, డా. యం.ఉమేష్ రావు, షేక్ మహబూబ్ బాషా, మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, భాస్కర్, సంజాకుల మురళీకృష్ణ, యం.యస్.రెడ్డి, సునీల్, భాస్కర్, రియాజ్, కిరణ్ మరియు విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా హనుమాన్ జయంతి



విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో హనుమ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తూర్పు వీధి ఆంజనేయస్వామి విగ్రహం వద్ద తమలపాకుల పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కరణాల వీధిలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా సామూహిక తమలపాకు సేవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక తమలపాకు సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని శ్రీ కోదండ రామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమ జయంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి విశేషాలంకరణ అభిషేకం, లక్ష తమలపాకులు తో భక్తులచే సామూహిక పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామరక్ష కుటీరమునందు ఆంజనేయ స్వామి వారికి విశేషాలంకరణ అష్టోత్తర శత సహస్ర నాగవల్లి దళ తమలపాకుల సామూహిక అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మిశెట్టి గుంట, జాండ్ర వీధి, ఆర్టీసీ వద్ద ఉన్న పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

రూ.38 లక్షలతో కాలువ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామంలో సుదీర్ఘ కాలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. గురువారం పంచాయతీ సర్పంచ్ చెరకుల జనార్దన్ యాదవ్ ఆధ్వర్యంలో మురుగునీటి కాలువ నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ నిధుల నుంచి రూ.38 లక్షలు ఖర్చు చేసి వినాయకనగర్ కాలనీ, వేదాంతపురం గ్రామాల మీదుగా మురుగు నీరు పారేందుకు అతిపెద్ద కాలువను నిర్మించనున్నారు. ఈ మేరకు గురువారం ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి చేతులు మీదుగా భూమిపూజ చేయించారు. చాలా కాలంగా మురుగు నీరు పోకుండా ఇళ్ల మధ్యలో చేరి దోమలతో రోగాల భారిన పడుతున్న కాలనీ వాసులకు కాలువ నిర్మాణం పూర్తవగానే విముక్తి లభించనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్రిష్ణవేణి పలువురు వైసీపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అభయ క్షేత్రంలో సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టిడిపి నాయకులు కలవ గుంట సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేణిగుంట మండల టీడీపీ నాయకులు అభయ క్షేత్రంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కేక్ కట్ చేసి బిస్కెట్లు, పండ్లు, జ్యూస్ అందజేశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహబూబ్‌బాషా, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తిరుపతి కుప్పం జాతీయ రహదారిపై నెలకొని ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పూజలు నిర్వహించడం జరిగినది. ధ్యానాభి రామ స్వామి గుడి ఆలయానికి అనుసంధానమైన ఈ దేవాలయము అతి పురాతనమైనది. కోరుకున్న కోరికలను తీర్చే వీరంజన స్వామి కొలువున్న ఈ దేవాలయంలో భక్తులు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కలియుగ దైవంగా భావించే శ్రీ సీతారామ సమేత వీర ఆంజనేయ స్వామి ఇక్కడ కొలువైనట్లు చరిత్ర చెబుతున్నది. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వాహనదారులు తప్పకుండా ఈ గుడికి వెళ్లి స్వామిని దర్శించుకుని వెళ్లడం ఆనవాయితీ. బైరెడ్డిపల్లి నుండి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ గుడిని భక్తాదులు దర్శించుకుని తరించాలని మండల పెద్దలు తెలియజేస్తున్నారు.

464వ నేత్ర దాతగా ఈశ్వరవాక రత్నమ్మ

విశాలాంధ్ర-తడ: సూళ్ళూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్ర దాన మహోద్యమంలో భాగంగా తడ మండలం గొల్లలమలువు గ్రామ వాస్తవ్యులు కీ.శే. ఈశ్వరవాక రత్నమ్మ(84) 464వ నేత్ర దాతగా నిలిచారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేసారు. రత్నమ్మ మరణించినా నేత్రదానం ద్వారా ఇద్దరు శరీరాలలో జీవించే ఉంటారాని, ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో వీరు 464వ నేత్రదాత గా నిలిచారని ఆచార్య భరద్వాజ సేవాసంస్థ నిర్వాహకులు మన్నెం శ్రీనివాసులు తెలిపారు ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన కలిగి వారు మరణించినా కూడా వారి నేత్రాలను దానం చేయడం ద్వారా అంధత్వ నివారణకు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం చెప్పిడిపల్లి పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ తిప్పారెడ్డి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తూ వాహనం అదుపుతప్పి క్రింద పడ్డాడు ఇతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ఆయన వద్దకు వెళ్లి పరామర్శించడం జరిగింది. అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు.

సత్యవేడులో టిడిపి మినీ మహానాడు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో గురువారం నిర్వహించిన టిడిపి మహానాడు అదిరింది. స్థానిక వీఎంకే కళ్యాణ మండపంలో టిడిపి పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన, టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నియోజవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవుల కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు, మాజీ ఎమ్మెల్యే హేమలత తదితరులు హాజరయ్యారు. అయితే కనీ విని ఎరుగని రీతిలో టిడిపి కార్యకర్తలు, నాయకులు తరలి రావడంతో మినీ మహానాడు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవుల కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన మనో ధైర్యంతో నిలబడి టిడిపి కూటమి ప్రభుత్వాన్ని అధికారం తీసుకురావడానికి కార్యకర్తలే మూల కారణమన్నారు. జండా మోసిన ప్రతి కార్యకర్తను పార్టీ తప్పకుండా గుర్తించి చముచిత స్థానాన్ని కల్పిస్తుంది అన్నారు. అయితే ఇందుకు తగ్గట్టు కార్యకర్తలు కూడా వారి సమస్యలను జిల్లా పార్టీకి తెలియజేస్తే ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు వ్యక్తిగతంగా దాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న కమిటీల ఎంపికలోనూ పారదర్శకత ఉండాలన్నారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శ్రీపతిబాబు కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు విజయవంతానికి పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలి అన్నారు. మే 23వ తేదీన తిరుపతిలో నిర్వహించే జిల్లాస్థాయి మహానాడు సభను విజయవంతం చేయాలన్నారు. అంతకుముందు దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి కార్యకర్తలకు, వీర జవాన్లకు పలువురికి సంతాపం వ్యక్తం చేసి మౌనం పాటించారు. తదనంతరం వ్యవసాయం, విద్యుత్తు, అభివృద్ధి సంక్షేమం వంటి పలు తీర్మానాలపై పలువురు నేతలు మాట్లాడి బలపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చందన స్రవంతి,రామాంజనేయులు, గిరిబాబు, సుందరరామిరెడ్డి, సతీష్ నాయుడు, కన్నయ్య నాయుడు, యాచంద్ర నాయుడు, శ్రీనివాస్ యాదవ్, ఎండి కుమార్, నెల్సన్ మండేలా, నమశ్శివాయ, పద్మనాభ రాజు, తిరుమలరెడ్డి, మునుస్వామి యాదవ్, గోపిరెడ్డి, లక్ష్మీపతి రాజు, షణ్ముగం, కుమార్, విజయ్, లోకయ్య రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, మురళి (చికెన్ చిన్న) గణేష్, సంతోష్ కుమార్, హేమభూషణం, రాధాకృష్ణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు తొలగించాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వివాదాస్పద భూమి గ్రామాభివృద్ధికి ఉపయోగపడే విధంగా రెవెన్యూ అధికారులును మండలంలోని తలారి వెట్టు పంచాయతీ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ నగర్ గ్రామస్తులు గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తలారివెట్టు రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 83లో, సుమారు 3.88 సెంట్లు భూమి కాలవపోరంబోకు కింద గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారు. సాగులో ఉన్న భూమిని వరదయ్యపాలెం మండలానికి చెందిన మోతుబారురైతు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా, రెవెన్యూ అధికారులు సదర్ వ్యక్తికి తెలియపరచడంతో ఈ భూమి పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా ఈ భూమి ప్రభుత్వానికి సంబంధించినది దీనిలోకి ఎవరు ప్రవేశించరాదంటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు, దీంతో గ్రామస్తులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి. గ్రామానికి ఉపయోగపడే దేవాలయ నిర్మాణం కొరకు మరియు, గ్రామస్తుల దహన సంస్కారాలకు స్మశానం ఏర్పాటుకు, రెవెన్యూ అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. మా గ్రామానికి సంబంధించిన భూమి మాకే సొంతం కావాలని కోరారు వీరికి మద్దతుగా సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య పాల్గొన్నారు.

తమ్మినపట్నంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం



విశాలాంధ్ర-చిల్లకూరు: అదానీ ఫౌండేషన్ మరియు అదానీ-క్రిష్ణాపట్నం పోర్ట్స్ లిమిటెడ్ తమ్మినపట్నం గ్రామంలో గురువారం ప్రకృతితో సామరస్యం మరియు స్థిరమైన అభివృద్ధి అనే లక్ష్యం తో జీవవైవిధ్య దినోత్సవం-2025, గుమ్మళ్ళదిబ్బ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం ఆవరణలో నిర్వహించారు. అదానీ ఫౌండేషన్ సిఎస్ ఆర్ అధినేత రాజేష్ రంజన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో 3000 మొక్కలు నాటడం జరిగిందని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్ మాట్లాడుతూ అదానీ ఫౌండేషన్ పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అభినందించారు. తిరుపతి జిల్లా మత్స్యకార నాయకులు, అదానీ ఫౌండేషన్ సమన్వయకర్త మేకల వెంకయ్య విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం మాట్లాడుతూ పలు గ్రామాలలో సామూహిక మొక్కల పెంపకకార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నదని నొక్కి చెప్పారు. గ్రామ కాపులు, విద్యార్థులు మరియు పంచాయతీ కార్యదర్శి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై విహరించిన వేణుగోపాలుడు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలో వెలసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం కల్ప వృక్ష వాహనంపై వేణుగోపాలుడు విహరించారు. రాత్రి సర్వభూపాల వాహనంపై స్వామి వారు ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7:30 ఉదయం నుండి 9:30 వరకు పురవీధుల్లో విహరించారు. స్వామి వారి వాహనం ముందు కోలాటాలు, మేళ తాళాల నడుమ వాహన సేవ వైభవంగా జరిగింది. వేకువ జామున స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి, తోమాల, అభిషేకం, పంచాంగ శ్రవణం, అర్చన జరిపి నైవేద్యం సమర్పించారు. 11 గంటలకు ఉత్సవమూర్తులకు ఘనంగా స్నపన తిరు మంజనం టీటీడీ అర్చకులచే ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఐదు నుండి 6:30 గంటల మధ్య స్వామివారికి అంగరంగ వైభవంగా వేద పండితులచే కళ్యాణోత్సవం నిర్వహించారు. రాత్రి సర్వ భూపాల వాహనంపై వేణుగోపాలుడు ఆశీనులై పురవీధుల్లో విహరించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో నాగరత్న, ఏఈఓ బి రవి, ఆలయ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, షరా బ్ బాబు సురేష్, కంకణ భట్టాచార్యులు తరుణ్ కుమార్, వేద పండితులు నారాయణ దాస గోపాల్ ఆచారి, శబరీష్, రమేష్, ధన్వంతరి, టిటిడి సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

24న జీ తెలుగు అప్సర అవార్డ్స్

విశాలాంధ్ర-తిరుపతి: వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ నెల 24 వ తేది సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్స్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు.

రేపు 'డయల్ యువర్ ఈవో'

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టిటిడి నిర్వహించే 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం మే 24వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావు కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

సూళ్లూరుపేటలో అమృత్ భారత్ రైల్వే స్టేషన్ ప్రారంభం

- రూ.14.50 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునీకరణ
- గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా చేతుల మీదుగా వర్చువల్‌గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం ఉదయం ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా సూళ్లూరుపేట రైల్వే స్టేషను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పెమ్మసాని పరిశీలించారు. స్టేషన్లో ఆధునీకరించిన సౌకర్యాలపై ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి చేసిన పనులపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్, కేంద్ర ప్రభుత్వ నిధులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ చొరవ గురించి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ముందుకు తీసుకువచ్చి రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నేడు 103 రైల్వే స్టేషన్లను ఆవిష్కరించడం జరుగుతుంది. ఒక సూళ్లూరుపేటలోనే సుమారు రూ.14.50 కోట్ల వ్యయంతో రైల్వేస్టేషన్ ఆధునీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, చెన్నై డివిజన్ రైల్వే డి.ఆర్.ఎం. బి.విశ్వనాథ్ ఈర్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్, ఆర్‌డిఓ కిరణ్మయి, రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, బిజెపి పార్టీ నాయకులు బ్రెడ్ నారాయణ రెడ్డి, విద్యార్థులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా చెన్నై-బెంగళూరు లింక్ బస్టాండ్ పనులు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని చెన్నై బెంగళూరు లింకు బస్టాండ్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి కొత్తఇండ్లు వద్దనుండి లింకు బస్టాండు రోడ్డు ప్రారంభమై బైరెడ్డిపల్లి మండల కొత్త చెక్పోస్ట్ కూడలి వద్ద బస్టాండ్ ఏర్పడుతున్న విషయం తెలిసినదే, ఈ బస్టాండ్ కోసం కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారు ఎండకాస్తున్న వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా ఈ పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. డిసెంబర్ చివరి కల్లా పనులు పూర్తి అవ్వాల్సినదిగా కేంద్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉండడంతో ఈ పనులు త్వరితగతిన జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. అది కాకుండా ఈ రోడ్డుకు ఆనుకొని ఎక్స్ప్రెస్ రైలు రోడ్డు నిర్మించనున్నట్లు తెలుస్తున్నది. ఈ పనులు కూడా అతి త్వరలో ప్రారంభమవుతున్నట్లు అనధికారకంగా తెలుస్తున్నది. ఏది ఏమైనా చెన్నై బెంగళూరు హైవే మూలాన బైరెడ్డిపల్లి మండలానికి రూపురేఖలు మారుతున్నాయి. ఈ రోడ్డు పనుల్లో భాగంగా జిలేటిన్ స్టిక్స్ తో రాళ్లను పగలగొడుతున్నారు ఈ శబ్దాలకు మండలంలోని ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు. అయినప్పటికీ రోడ్డుపనులే ముఖ్యంగా భావించిన వీరు త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసే నెపంతో సాగిపోతున్నారు.

త్రాగునీటి ట్యాంక్ ప్రారంభించిన వాటర్ ఐడి స్వచ్ఛంద సంస్థ

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలం లోని పెంగరుగుంట పంచాయతీ ఏటి గడ్డ గ్రామంలో గత కొన్నేళ్ళుగా యానాదుల కాలనీవాసులకు త్రాగు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియపరచారు ప్రభుత్వం ప్రపోజల్ చేశారు కానీ చేపట్టి లేకపోయారు ఈ విషయాన్ని గురించిన స్వచ్ఛంద సంస్థ వాటర్ ఐడి వారు ఏటి గడ్డ గ్రామాన్ని పరిశీలించి అక్కడ ఉన్న యానాదులకు ఇతర బీసీ కులస్తులకు సరిపడు ఒక త్రాగునీటి ట్యాంకును గత ఆరు నెలలుగా 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి 10 వేల లీటర్ల గల త్రాగునీటి ట్యాంక్ కట్టించి ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంబించాలని కోరి స్థానిక నాయకులైన రూరల్ మండల అధ్యక్షుడు నాగరాజ రెడ్డి, సర్పంచ్ నక్షత్రయ్య ఆద్వర్యంలో జరిగిన త్రాగునీటి ట్యాంక్ ప్రారంభించారు .వాటర్ ఐడి స్వచ్ఛంద సంస్థ శివశంకర్ , ఎంపీడీవో ఖాదరవల్లి, నీటిపారుదల శాఖ ఏఈ లోకనాథం ,జిల్లా రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు. పంచాయతీ లోని రామచంద్ర నాయుడు.సచివాలయ సిబ్బంది గ్రామస్తులతో త్రాగునీటి ట్యాంక్ ప్రారంభాషణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అయిన తరువాత అందరితో పాటు జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు ఇప్పటి వరకు రైతాంగ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం అనేక రకాల రైతాంగా ఉద్యమాలు చేపడుతున్న ఇలాంటి ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొని రైతాంగానికి చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు కి కూడా దుశ్శాలవాలతో ఘన సన్మానాలు సత్కారాలు ఘనంగా నిర్వహించారు.

2025 సైనిక్ స్కూల్ ఫలితాల్లో 'విశ్వం' విద్యార్థుల ప్రభంజనం

రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో విజయకేతనం

విశాలాంధ్ర-తిరుపతి: 2025 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 2025 ఏప్రిల్ 5న జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో తిరుపతి విశ్వం విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాఎయన్.విశ్వ నాథ రెడ్డి మాట్లాడుతూ 9వ తరగతి విభాగంలో 400 మార్కులకు 370 మార్కులతో వి.మోక్షిత్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు అని, 6వ తరగతి 300 మార్కులకు 281 మార్కులతో హృతిక్ రాయల్, 275 మార్కులతో వి.నిహార్, 270 మార్కులతో సోహినిలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వీరితో పాటు రసజ్ఞ, జీవన్ సాయి రెడ్డి,ఆర్యన్ రెడ్డి,భువనేష్,లోహిత్, మహిదర్, అశ్విన్ తదితరులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులతో అత్యుత్తమ మార్కులు సాధించడంతో పాటు గణితంలో 150/150 మరియు ఇంటెలిజెన్స్ టెస్ట్‌లో 50/50 మార్కులు విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సాధించడం మన రాష్ట్ర విద్యాశాఖకే గర్వకారణమని విశ్వం విద్యాసంస్థల అధినేత డా. ఎన్.విశ్వనాథరెడ్డి తెలియజేశారు. పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు. గత 35 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగరాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యే

ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేశారు.స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం విశ్వం విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,తలిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు. మరిన్ని వివరాలకు 8688888802 / 9399976999 నంబర్లకు సంప్రదించవచ్చు అని తెలిపారు.

క్లస్టర్ విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర-కోట: క్లస్టర్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలంటూ కోటలోని వి.ఆర్.ఓలు గురువారం తాహసిల్దార్ జయ జయ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లస్టర్ విధానం రద్దుచేసి పాత విధానం ప్రకారం ప్రతి సచివాలయానికి ఒక వీఆర్వోని నియమించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

విశాలాంధ్ర-పలమనేరు: ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రంగమహల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బృందావన్ అకాడమీ ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడు తూ.... విద్యార్థులకు పాఠ్య పుస్తకాలలోని అంశాలతో సమాజంలోని విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. దాంతో పాటు క్రమశిక్షణను అలవరస్తూ వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఆ రంగాల వైపు మొగ్గు చూపేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొనగా యాజమాన్యం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిశోర గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, గంగవరం మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మరియు స్థానికులు పాల్గొన్నారు.

పుత్తూరులో టీడీపీ మండల సమన్వయ సమావేశం

రెండోసారి తెదేపి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుత్తూరు: పట్టణ పార్టీ అధ్యక్షులుగా గాలి జీవరత్నాయుడు, ప్రధాన కార్యదర్శులుగా ధనపాల్ ఏకగ్రీవం...ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జీవరత్నం నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉన్నామన్నారు. గతంలో టిడిపి పార్టీని బలోపేతం చేసి 2024 సాధారణ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు సహకారంతో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. దీంతో ఆ కష్ట ఫలితమే నేడు మమ్మల్ని ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ సమన్వయ సమావేశ ఎన్నికలో సహకరించిన కార్యకర్తలు నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారికీ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చినబాబు, మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంట్, నియోజకవర్గ పట్టణ అనుబంధ సంఘ టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

జోరేపల్లి రామచంద్రయ్య, యస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం గురువారం ఎస్టియు కార్యాలయంలో జయశంకర్ అధ్యక్షతన జరిగిందిసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జోరేపల్లి రామచంద్రయ్య, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ అప్పటి చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులే ప్రస్తుతం నగరపాలక సంస్థ ఆఫ్ గ్రేడ్ అయిన విస్తీర్ణం పెరిగిన అంతే సిబ్బంది పనిచేస్తున్నారని వాపోయారు చిత్తూరు నగరం విస్తీర్ణం నకు తగ్గట్టు జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ కార్మికుల సిబ్బందిని ప్రభుత్వం పెంచకపోవడం బాధాకరం కార్మికులకు పని భారం ఎక్కువై అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో రానున్న రోజుల్లో పారిశుద్ధ్యం సిబ్బందిని పెంచకపోతే కార్మికులు ఇబ్బందులు పడటం కాకుండా ప్రజలకు కూడా పరిశుభ్రం లేక అసౌకర్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కొంత మేరకు చేసినట్టు చేసి మిందుకు ఉన్నారని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే, సోపు, చెప్పులు, యూనిఫారంతో పాటు ప్రతి కార్మికునికి కుట్టికూలీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటియుసి నాయకులు కె.మణి, పలమనేరు నాయకులు బుర్ర మంజునాథ బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, సురేష్, వినాయక, సుగుణ, రమణి, సుకన్య, బుల్లెమ్మ, చిత్ర, కస్తూరి, ప్రవీణ్, రామనాథం, సామేలు, మునిరత్నం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్సీలు కంచర శ్రీకాంత్, ఎమ్మెల్యేలు గాలి భాను ప్రకాష్, గురుజాల జగన్మోహన్ మురళీమోహన్ లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా సచివాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన తోతాపురి మామిడి కి గిట్టుబాటుల విషయమై రైతులు ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మామిడి రైతుల సమస్యల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో సెంట్రల్ మ్యాంగో బోర్డ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గుజ్జు పరిశ్రమల సమస్యలను కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట మామిడిని కాపున ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి రైతును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హార్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసలకు మామిడి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో పలువురు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.

కార్యకర్తల సంక్షేమమే మా ధ్యేయం

మినీ మహానాడులో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం క్రాస్ వద్ద గల బాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన 'మినీ మహానాడు' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తల సమక్షంలో పలు తీర్మానాలు ఆమోదించారు. వైసీపి పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై ఉన్న అక్రమ కేసులు ఉపసంహరణ, మామిడి, పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, యువతకు ఉపాధికి పరిశ్రమల స్థాపన వంటి అంశాలు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ.. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో వెన్ను తిప్పకుండా శ్రమించిన నిజమైన కార్యకర్తలే పార్టీకి ముఖ్యంమని, వారి సంక్షేమమే మా ప్రథమ బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. మామిడి రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, దీనిపై మహానాడులో ప్రస్తావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షు లు గాలి దిలీప్ కుమార్, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణీ నాయుడు, ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్ నాయుడు, ఐరాల మండల మాజీ అధ్యక్షులు గిరిధర్ బాబు, మాజీ కాణిపాకం ఛైర్మన్ మణి నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతా బాబునాయుడు, పూతలపట్టు నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కోదండయ్య మరియు పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో గాజుల ఉత్సవం

మే 17 నుండి మే 26 వరకు

విశాలాంధ్ర-తిరుపతి: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూంలో "గాజుల ఉత్సవం" ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాలు, విలువైన రత్నాలతో పొదిగిన అద్భుతమైన గాజులు ప్రదర్శింపబడతాయి.ఈ గాజుల ఉత్సవంని, వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ గాజుల ఉత్సవం తిరుపతి షోరూంలో మే 17 నుండి మే 26, 2025 వరకు నిర్వహించబడుతుంది. 22 కారెట్ల పాత బంగారం పై 100 శాతం మార్పిడి విలువను పొందండి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యువెలరీ బ్రాండ్, మలబార్ గ్రూప్ కి సంబంధించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా, సింగపూర్, జీసీసీ, యూఎస్ఏ దేశాలలో 400కి పైగా షోరూములతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ రజీష్ వివరించారు.

పలమనేరులో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పలమనేరు: భారత్ దెబ్బకు పాకిస్థాన్ చిగురుటాకులా వణికిందని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ పలమనేరు పట్టణంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య అని అన్నారు. పెహల్గామ్ లో ఉగ్రవాదులు మతం పేరు అడిగి భార్యాబిడ్డల ఎదుటే హిందువులను దారుణంగా హతమార్చారుమన కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కూడా ఉగ్ర తూటాలకు బలయ్యాడన్నారు. పాక్ ఉగ్రవాదుల దుశ్చర్యపై ఆపరేషన్ సింధూర్ తో భారతదేశం సత్తా చాటిందన్నారు. దేశభక్తిని చాటుకోవడం మన విధి... మన దేశ ధైర్య సాహసాలను త్యాగాలకు ప్రతీకగా మన జాతీయ జెండాను చేతబూని ప్రతి ఒక్కరూ ఎలుగెత్తి చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో పాటు ఈ తిరంగా యాత్రలో ప్రతిపక్ష పార్టీల నేతలు, మాజీ సైనికోద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాలుడు మృతి కేసులో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర-సత్యవేడు: గూడూరు మండలం నెలటూరు పంచాయతీ చవటపాలెం గిరిజన కాలానికి చెందిన అంకమ్మ కుమారుడు వెంకటేష్ మృతికి సంబంధించిన కేసులో స్థానిక పోలీసు అధికారులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. గురువారం స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో సిఐ మురళీనాయుడు పర్యవేక్షణలో ముగ్గురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బాలుడు వెంకటేష్ మృతికి సంబంధించి సత్యవేడు మండలం నరసరాజ అగ్రహారం చెందిన ముత్తు(60) ధనభాగ్యం (55), రాజశేఖర్(32) ముగ్గురిని అరెస్టు చేశారు. చవటపాలెంకు చెందిన చెంచయ్య భార్య అంకమ్మకు చెంచుకృష్ణయ్య, రామలక్ష్మమ్మ, వెంకటేష్ ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత మూడు నెలల క్రితం నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం తుర్పుపల్లి గ్రామంలో శివరాంరెడ్డి వద్ద పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందుకుగాను 10000 రూపాయలు అంకమ్మకు చెల్లించడంతోపాటు ఆమె ప్రకాష్తో సహజీవనం కొనసాగిస్తుంది. ఇదే సమయంలో అంకమ్మ తల్లిదండ్రులు సత్యవేడులో బర్రెలు కాపలాదారులుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో బర్రెలు మేపుకుంటూ ధనభాగ్యం పరిచయమైంది. తమ ఇంట్లో బర్రెలు మేపేందుకు ఎవరైనా ఉంటే చెప్పండి అంటూ అంకమ్మ తల్లిదండ్రులకు చెప్పారు. ఈ క్రమంలోనే తన కూతురు అంకమ్మ ఉందంటూ చెప్పడంతో వెంటనే 15000 వేతనం ఇవ్వడానికి ముత్తు అంగీకరించారు. అయితే అప్పటికే శివరామిరెడ్డి వద్ద పిల్లలతో సహ అంకమ్మ పనిచేస్తుంది. దీంతో శివరామ రెడ్డికి చెల్లించాల్సిన మరో 10 వేలు చెల్లించి అంకమ్మ కుటుంబాన్ని రప్పించడంతో బాతులు మేపుతున్నారు. అయితే ఏడాది క్రితం భర్త చెంచయ్య చనిపోవడంతో అంకమ్మ ఇక్కడి నుంచి సొంత ఊరికి బయలుదేరింది. అయితే తమకు చెల్లించాల్సిన పూర్తి సొమ్మును చెల్లించి వెళ్లాలని ముత్తు పట్టు పట్టడంతో విధి లేని పరిస్థితుల్లో 9 ఏళ్ల బాలుడు వెంకటేష్ను ఇక్కడే ఉంచి వెళ్లిపోయారు. కానీ అంకమ్మ తరచూ కుమారుడు వెంకటేష్తో ఫోన్లో మాట్లాడడం జరుగుతోంది. అయితే ఇదే అదునుగా భావించిన ముత్తు బాలుడు వెంకటేష్తో వెట్టి చాకిరి చేయించుకోవడం, దుర్భాషలాడడం కొనసాగుతూ ఉండేది. ఈ క్రమంలోనే బాతులను మేపడానికి బాలుడు వెంకటేష్ను తీసుకొని కంచి వద్దకు వెళ్లారు. అక్కడే కొంతకాలం మఖం వేశారు. అయితే కుమారుడు వెంకటేష్తో మాట్లాడడానికి తల్లి అంకమ్మ ప్రయత్నించడంతో కుమారుడు కనిపించడం లేదంటూ ముత్తు షాకింగ్ న్యూస్ ఇచ్చారు. దీంతో ఆందోళన చెందిన అంకమ్మ సత్యవేడు పట్టణానికి చేరుకుని కుమారుని గురించి ఆరా తీయడంతో పాటు ముత్తును నిలదీసింది. అయితే ఫలితం లేకపోవడంతో దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో మే 19వ తేదీ ఫిర్యాదు చేశారు. దీంతో పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో విచారణ చేయడంతో గుట్టు రట్టు అయ్యాయి. కంచిలో ఉన్న బాలుడు వెంకటేష్ అస్వస్థకు గురి కావడంతో ఏప్రిల్ 11వ తేదీన కంచికి సమీపంలో లింగ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే కోలుకోకపోవడంతో బాలుడు వెంకటేష్ ఏప్రిల్ 12వ తేదీన మృతి చెందారు. దీంతో ముత్తు తమ పిల్లలను రప్పించుకొని గుట్టు చప్పుడు కాకుండా కంచి వద్ద పాలేరు నదిలో పూడ్చి పెట్టేశారు. సమాచారం తల్లికి తెలిస్తే పెద్ద కేసులు అవుతుందని ఆందోళన చెంది ఈ పనికి ఒడి కట్టారు. అయితే విచారణలో నిందితుడు ముత్తు అసలు నిజాన్ని బయట పెట్టారు. దీంతో స్థానిక పోలీస్ అధికారులు కంచికి చేరుకొని అక్కడ అధికారుల సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీయడంతో పాటు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం చెంగల్పట్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు నిద్దితున్న అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు స్థానిక సీఐ మురళి నాయుడు చెప్పారు.

నేటి నుంచి సిపిఎల్ ప్రారంభం

- తిరుపతిలో ఐపీఎల్ తరహాలో సిపిఎల్
- మ్యాచ్లు ప్రారంభించనున్న కలెక్టర్
- రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 6 కెమెరాస్ తో ప్రత్యక్ష ప్రసారం
- ఐపీఎల్ తలపించనున్న సిపిఎల్-1 : సిడిసిఏ అధ్యక్షులు విజయ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలో ఐపిఎల్ తరహాలో చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్-1)నిర్వహించనున్నారు. ఐదు జట్లతో ప్రారంభం కానున్న ఈ టోర్నీలో రంజి ట్రోఫీ, స్టేట్ టోర్నీ, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఐపీఎల్ కు ఏమాత్రం తీసిపోకుండా మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా 6 కెమెరాస్‌తో ప్రత్యక్ష ప్రసారం ఇవ్వనున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ టోర్నీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏసిఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి టాలెంట్ ఉన్నప్పటికీ అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న క్రికెట్ క్రీడాకారులకు జాతీయస్థాయిలో రాణించగలిగే అవకా శాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి కృషి చేస్తున్నద న్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సిపిఎల్ సీజన్-1 నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ట్యాలెంట్ ఉండి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న క్రీడాకారులకు ఇది గొప్ప వేదిక కానున్నట్లు తెలిపారు. ఈ సీపీఎల్ ఐదు టీములతో 13 మ్యాచులు, ఏడు రోజులు పాటు ప్రతి ఒక్క టీం అన్ని టీంలతో ఆడునున్నాయన్నారు.టేబుల్ టాప్ నిలిచిన టీంలు ఫైనల్ లో పోటీపన్నున్నట్లు తెలియజేశారు. ఈ టోర్నీలో గెలుపొందిన విన్నర్స్ కు రూ.2 లక్షలు,రన్నర్స్‌కు రూ.1 లక్ష, మూడవ స్థానంకు 50 వేలు అందజేయ నున్నామని, అదేవిధంగా ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ఓవరాల్ టోర్నీకి మ్యాన్ ఆఫ్ ది సీరియస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ ఫీల్డర్ లకు అవా ర్డుల తోపాటు నగదు బహుమతులు కూడా అందజేయనున్నట్లు ఆయన తెలియ జేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎక్కడ జరగని విధంగా సిపిఎం నిర్వహిస్తున్నామని, ఐపీఎల్ తరహాలో నిర్వహించనున్న ఈ సీపీఎల్ మ్యాచులు ఐపీఎల్‌ను తలపించ నున్నాయి. అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ మ్యాచ్లు ప్రత్యక్ష ప్రసారం ఉండటం వలన క్రికెట్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఏసిఏ, ఐపిఎల్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. రాబోవు రోజుల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి భారతీయ క్రికెట్ జట్టులో మన క్రీడాకారులు ఆడాలన్నదే ఆశయంగా ముందుకు వెళుతున్నామని క్రికెట్ విజయ్ పేర్కొన్నారు.

వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిందే

సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-చిట్టమూరు/ వాకాడు : చిట్టమూరు సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేసారు. గురువారం సాయంత్రం చిట్టమూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ జరుగుతున్న వసతి గృహం యొక్క మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందు బాటులో ఉండేలా, ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, తాగునీటి ప్లాంట్ లాంటి పనులను అన్నిటిని క్షుణంగా పరిశీలించారు. అన్ని పనులు నాణ్యతతో, లోపం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిం దని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మ త్తులకు ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళి కాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచిం చారు. నాసిరకం మెటీరియల్‌ను వాడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి (ఏపీ, అసిస్టెంట్ సంక్షేమఅధికారులు,ఇంజినీరింగ్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో బాలాయపల్లి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

- వైద్యాధికారి డాక్టర్ లియోన

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం బాలాయపల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభమైనట్టు వైద్యాధికారిణి డాక్టర్ లియోన తెలిపారు. ఇందులో భాగంగా మన్నూరు గ్రామ సచివాలయంలో పింక్ బస్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు.. - మే 26న అలిమిలి, నిడిగల్లు.- మే 29న గొట్టికాడు, నిండలి. పలుగోడులో...అదేవిధంగా, డక్కిలి పిహెచ్ సి పరిధిలోని పలుగోడు గ్రామంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వైద్యాధికారిణి డాక్టర్ బిందు ప్రియాంక తెలిపారు. గ్రామస్తులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకు న్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగ రాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచ్ బి.మురళీరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.రాజయ్య, స్థానిక నాయకులు జె.కోటేశ్వరరావు, జె.కృష్ణారెడ్డి, సిహెచ్ఓ బి.నీరజ, సూపర్వైజర్ టివి.నరసింహారావు, ఏఎన్ఎంలు టి.మేరి, వెంకటరమణమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మరథం పట్టిన అభిమానం

- అంబరాన్నంటిన ఎమ్మెల్యే బొజ్జల జన్మదిన వేడుకలు
- వేదపండితుల ఆశీర్వాదం - ముస్లీం, క్రైస్తవ మత పెద్దల దీవెనలు
- చరవాణీ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేష్
- సామాజిక సేవా కార్యక్రమాలు - అన్నదానాలు
- వాడవాడల కేక్ కట్టింగ్ లు
- శ్రీకాళహస్తిలో పండుగ వాతావరణం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానం బ్రహ్మరథం పట్టింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, గుడిమల్లం పరశురామేశ్వర ఆలయం, తొండమనాడు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంతోపాటు తదితర ఆలయాలకు చెందిన వేదపండితులు వేదమంత్రోచ్చాటనల నడుమ ఆశీర్వాదం పలికి తీర్థప్రసాదాలు అందించారు. ముస్లీం, క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దీవెనలిచ్చారు. ఊరందూరు గ్రామంలో బుధవారం ఆర్ధరాత్రి 12 గంటల నుంచే ప్రారంభమైన జన్మదిన వేడుకలతో గురువారం చీకటిపడే వరకు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. వాడ వాడలా కేక్ కట్టింగ్ లు, సామాజిక సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు పెద్దయెత్తున సాగాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరవాణి ద్వారా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆశీర్వాదం తీసుకుని శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం విచ్చేశారు. దక్షిణ గాలిగోపురం వద్ద అధికారులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్నిదిలో వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. నేరుగా ఊరందూరులోని స్వగృహం చేరుకున్నారు. ఇక్కడ టీడీపీ నాయకులు లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో 45కేజీల భారీ కేక్ ను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కట్ చేశారు. తర్వాత పలు ఆలయాల వేదపండితుల ఆశీర్వాదం, ముస్లీం, క్రైస్తవ మత పెద్దల ప్రార్ధనలతో కూడిన దీవెనలను ఎమ్మెల్యే అందుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బొజ్జల అభిమానులు పెద్దయెత్తన ఇక్కడకు చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తోపాటు పలువురు బీజేపీ నాయకులు ఊరందూరుకు చేరుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్న సుధీర్ రెడ్డికి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. తర్వాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇక్కడకు చేరుకున్న తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేశారు. అలాగే టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ ను కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్షాల గాలిగోపురం వద్ద మాజీ కౌన్సిలర్ బీమాల మునకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటగిరి బస్టాండు వద్ద టీడీపీ మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి అన్నదానం చేశారు. అలాగే జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊరందూరు గ్రామంలో సుధీర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాతబస్టాండు వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని బొజ్జల రిషితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే కార్గిల్ సెంటర్, ఆర్టీసీ బస్టాండు, బహుదూర్ పేట, తెట్టు, బీపీఅగ్రహారం తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జలవినాయకుని ఆలయం వద్ద మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయించారు. మొత్తంగా నియోజకవర్గలోని పట్టణంతో సహా తొట్టంబేడు, శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో పండువలా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో జరిగాయి.